



# సిలువెక్కిన శిల్పి

- సింహమూర్తి

కళకి డబ్బు ఒక్కటే కాదు. అవతలి వ్యక్తి ఔన్నత్యం కూడా ముఖ్యమే! కళాకారుడు కరిగిపోయే బొమ్మ కాకూడదు. శిల్పిని సిలువెక్కించే ఈ సమాజానికి, బాధా సర్పదష్టుడైన ఓ శిల్పి అర్పించుకున్న ఆఖరి శిల్పం ఏమిటి?

అమరశిల్పి జక్కన ఎన్ని శిల్పాలు చెక్కాడో ఎవరికీ తెలియదు గాని, పరబ్రహ్మం చేతిలో వేలాది శిల్పాలు తయారయ్యాయని ఎందరికో తెలుసు. తమ ఇంట్లో వంశ పారంపర్యంగా వస్తున్న శిల్ప కళ అది. అప్పట్లో తండ్రి చేసినవన్నీ సంప్రదాయ సిద్ధమైన దైవ విగ్రహాలు. కాని పరబ్రహ్మం తరమొచ్చే సరికి మార్పొచ్చింది. గుళ్ళూ గోపురాల పనులన్నీ వెనక బడ్డాయి.

స్వాతంత్ర్య ఉద్యమంలో సాంఘిక చైతన్యం పెల్లుబికింది. కళల్లో మార్పు లొచ్చాయి. నాటి నుంచి నేటి వరకూ పరబ్రహ్మం కన్నీ గొప్ప గొప్ప నేతల విగ్రహాలే! ఓ ఆదర్శమూర్తి విగ్రహం తయారు చెయ్యాలంటే గతించిన ఆ నాయకుడి ఆదర్శాలను తనలో ఆకళింపు చేసుకుని తాదాత్మ్యం పొంది, తాను చేస్తున్న శిల్పానికి ప్రాణం పోయడమే పరబ్రహ్మం ధ్యేయం.

నెహ్రూ, పటేల్, సుభాష్ చంద్రబోస్, శివాజీల విగ్రహాలు తయారు చేయడమే కాదు - అబ్రహాం లింకన్, కార్ల్ మార్క్స్, లెనిన్, మౌంట్ బాటెన్, అక్బర్, హుమయూన్, గురజాడ, వీరేశలింగం వగైరా ఎన్నెన్నో చేశాడు.

ఇనుప ఊచలతో మోల్డింగ్ కట్టి, సిమ్మెంట్‌తో ఆకారాన్ని తీర్చి దిద్దేసరికి ఆ మహా పురుషుడక్కడికి వచ్చి నిలబడినట్టే! అదీ పరబ్రహ్మం ప్రతిభ.

పొద్దున్నుంచి సాయంత్రం వరకూ తదేక దీక్షతో విగ్రహం పనిమీద ఉండిపోతే, సిమ్మెంటుతో చేతులు చచ్చు బడిపోతాయి. ఆ కష్టానికి నిర్వచనం శూన్యం.

పెద్ద మొత్తంమీద ఇందిరా గాంధీ విగ్రహాలకు ఆర్డరొచ్చింది. పరబ్రహ్మానికి.

అవన్నీ తయారు చేసి ఇస్తే, వచ్చే డబ్బుతో కూతురు పెళ్ళి చెయ్యాలను కున్నాడు.

కొన్నిటికి మోల్డింగ్ పని పూర్తయ్యింది. మరి కొన్నిటికి నగం సిమ్మెంట్ ఎక్కింది. రేయింబవళ్ళు పనిచేసి తండ్రిగా తన బాధ్యత తీర్చుకోవాలి - వయసొచ్చిన కూతురు ఎంత కాలమని పెళ్ళి పేరంటం లేకుండా ఉంటుంది!

సిమ్మెంటుకీ, ఇనుముకీ పెట్టుబడి లేకపోతే భార్య చెవిలో దుద్దులు అమ్మేశాడు. ఇంట్లో చాలాకాలంగా ఉన్న కంచు, ఇత్తడి సామాన్లు కూడా అమ్మేశాడు.

"ఈ సారైనా మొహమాటానికి పోక, సొమ్ము మొత్తం తీసుకోండి - మీ మెతకదనం వల్ల మెతుకులకి కూడా మొహం వాయవలసి వస్తూంది" అంది భార్య.

"మనిషి మనిషిపై నమ్మకం ఉంచుకోవాలి - అలాగని మోసపోయినా ఒక్కడిగా పోగొట్టు కునే దానికంటే, పూర్తిగా దాని ప్రభావం మానవులందరి మీదా పడుతుంది" అన్నాడు పరబ్రహ్మం.

భార్యకి అతని వేదాంతం బాగా తెలుసు. అడిగిన వాళ్ళకి తన చేతిలో కళను నవ్వుతూ అర్పించడమే తనకు ఇష్టమని.

వర్షాలు ప్రారంభమైనాయి. అవి క్రమేపీ ఉధృతమై వరదొచ్చింది గోదావరికి. అది అంతై ఇంతై భయంకరంగా తయారయ్యింది. గట్లు

తెంచుకుంది. పొలాలు ముంచింది. ఎత్తైన లోగిళ్ళలోకి ఎక్కింది. వరబ్రహ్మం పూరిల్లు మునిగింది. ఇంట్లో వన్నీ ఎక్కడివి అక్కడే వదిలి పిల్లల్తో, భార్యతో ఏటిగట్టు కొచ్చాడు. ప్రాణాలు దక్కాయి.

వరద తగ్గే సరికి వారం రోజులు పట్టింది.

ఇంటికి తిరిగొచ్చేసరికి సిమ్మెంటు బస్తాలు రాళ్ళుగా మారాయి. కొన్ని విగ్రహాలు కొట్టుకు పోయాయి. తనకు మిగిలింది శూన్యం. తన బతుకంతా బీభత్స మయ్యింది.

తనో మొండి శిలగా మారిపోయాడు ఇప్పుడు.

తన కళకి రూప మివ్వడానికి చేతిలో ఏముంటుంది?

ఊళ్ళో అందరికీ సహాయం దొరికింది. బొమ్మలే తన బతుకు తెరువైన వరబ్రహ్మానికి కేమీ సహాయం దొరకలేదు. ఊళ్ళో అనేక వృత్తుల పనివారిని గుర్తించిన ప్రభుత్వం వరబ్రహ్మాన్ని ఏ వృత్తి కళలోనూ చేర్చలేదు.

ఎవరో ఎమ్మార్వో గార్ని కలుసుకో మన్నారు. ఆలు బిడ్డల జీవితాల్తో చెలగాట మాడే హక్కు తనకు లేదని వరబ్రహ్మం ఆయన దగ్గర కెళ్ళాడు.

ఆయన పంచాయతీ సర్పంచ్ దగ్గర నుంచి ఆస్తి నష్టం వివరాల సర్టిఫికెట్ తెమ్మన్నాడు.

సర్పంచ్ వెంకట రమణయ్య దగ్గర కెళ్ళాడు వరబ్రహ్మం.

"ఓహో! - నువ్వా బొమ్మల బ్రహ్మం?" ఆ సంబోధనలో కాఠిన్యం. ద్వేషం.

"అవును బాబూ!, బొమ్మలు చేసుకోవడానికి సేకరించుకున్న సిమ్మెంటూ, ఇనుమూ పోయింది. ఇల్లు కూలి పోయింది. పూర్తయిన బొమ్మలు పోయాయి. సగంలో ఉన్నవి కొట్టుకు పోయాయి. నా శ్రమంతా గోదావరి పాలయ్యింది. సర్పంచ్ గారూ!"

"అవునూ!, నువ్వు గత పంచాయతీ ఎన్నికల్లో ఆ గోదాట్లోనే నీ వోటు వేశావు కదూ? - "హేళనగా ప్రశ్నించాడు.

ప్రజాస్వామ్యంలో ఓటును నచ్చిన వాళ్ళకి వేయడం కూడా ప్రమాదకరంగా తయారయ్యిందను కొన్నాడు.

"నువ్వు నాకు వోటెయ్య కుండా అవతల వాడికి వోటేశావు. ఇప్పుడొచ్చి నన్నడిగితే ఏం లాభం?- ఎలచ్చన్లో పోయిన అడిసే అడుగు" అని తెగేసి చెప్పాడు.

ఇలా.తన కళపై రాజకీయాలు పగ బూనాయి.

"వెంకట రమణయ్యా!, నువ్వు గ్రామానికి సర్పంచ్‌వి. నీకు వోట్లు వేసిన వాళ్ళకే నోట్లు ఏర్పాటు చేస్తున్నావన్న మాట! - వంద రూపాయలు కూడా నష్టపోని మన ఊరు చర్మ కారునికి వెయ్యి రూపాయలు నష్ట పరిహారం ఇప్పించావే, నా సర్వం పోయి ఇలా విలపిస్తుంటే, కక్ష పెట్టుకుని నా కడుపు కొడతావా?"

"పోరా, పోయి కాలవల నిండా వరద తెచ్చిన ఒండ్రు మట్టి ఉంది. దాంతో చిన్న చిన్న మట్టి బొమ్మలు చేసుకుని పిల్లలకు అమ్ముకో పదేసి పైసలకి" అన్నాడు వెటకారంతో కూడిన అధికార దర్పంతో.



బట్టల మురికి వదలగొట్టే సబ్బులు, బట్టల మురికిని మాయం చేసే పౌడర్లు ఎన్నో వస్తున్నాయి. టీ.వీ.లో చూపించినప్పుడు మురికి ఇట్టే పోతోంది. కానీ నేను ఎంత వాడినా మురికి పోవడం లేదు - అంటూ వాపోయింది ఓ ఇల్లాలు.

మీరు ఏ సబ్బు వాడినా, ఏ పౌడర్ వాడినా ముందు ఓ పని చేయండి - ఒక బంగాళదుంప తరిగి ఆ ముక్కతో మురికి ఉన్నచోట రుద్దండి. తర్వాత మీ కిష్టమైన సబ్బు వాడండి. మురికి ఎలా పోతుందో చూసి చెప్పండి!

సుధ

వరబ్రహ్మం కటువంటి అవమానం ముందెన్నడూ జరుగలేదు. అతను మరెవ్వర్నీ ఆశ్రయించలేదు. ఇంటిల్లి పాదీ కూలి నాలి పనుల్లోకి వెళ్ళి శ్రమించారు. చాలాకాలం. బొమ్మలు చేసిన వరబ్రహ్మం చేతులు గునపం పారా పట్టాయి. అర్ధాకలితో బతికి అందులోదే కొంత కూడ బెట్టుకొని ఆ సంపాదనతో వరబ్రహ్మం మళ్ళీ సిమ్మెంటు విగ్రహాలు చేయడం ప్రారంభించాడు.

మూడు నెలలు గడిచాయి.

వరబ్రహ్మం తన పనిలో మునిగి ఉన్నాడు.

"వరబ్రహ్మంగారూ! మన ఊరికే నాయకుడైన వెంకటరమణయ్య పట్టణంలో మోటార్ సైకిల్ యాక్సిడెంట్‌లో పోయిన సంగతి మీకు తెలుసుగా!" వెంకటరమణయ్య వర్గం అది.

వరబ్రహ్మానికి ఆ సంగతి తెలుసు.

"మన ఊరు సెంటర్లో స్వర్గీయ వెంకటరమణయ్య గారు సర్పంచ్‌గా మన ఊరికి చేసిన సేవలు దృష్టిలో ఉంచుకుని వారి జ్ఞాపకార్థం నిలు వెత్తు విగ్రహం ప్రతిష్ఠించడానికి తీర్మానమయింది. వారి విగ్రహం మీరే చెయ్యాలి. ఎంత సొమ్మయినా ఇస్తాం. ఇదిగో అడ్వాన్సు!" అంటూ వెయ్యి రూపాయలు ఇవ్వబోయాడు వారిలో ఒకతను.

"అక్కర్లేదు."

అంతా నిశ్చేష్టులైపోయారు.

"ఈ డబ్బు చాలదా? అయితే ఎంతో చెప్పు."

"గతించిన వారి విగ్రహాలు మనం ప్రతిష్ఠించుకోవడం, వారి గొప్పతనాన్ని అనునిత్యం స్మరించుకుంటు వారు చూపిన మార్గాన నడవడం కోసం. కాని ఇలాంటి దుర్మార్గుని బొమ్మ ఊరి మధ్య ప్రతిష్ఠించి, రాబోయే తరాలవారు ఈ దగాకోరునీ, దుర్మార్గుణ్ణీ స్మరించుకోమని కాదు" అన్నాడు వరబ్రహ్మం.

అక్కడ చాలాసేపు గొడయింది.

"నీకు కావలసింది డబ్బు గాని, మని షెవరైతే నేం?" అన్నాడు అందులో ఓ పెద్దమనిషి.

"కళకి డబ్బే కాదు ముఖ్యం, అవతల వ్యక్తి ఔన్నత్యం - ఇక మీరంతా వెళ్ళండి!" అన్నాడు వరబ్రహ్మం.

వాళ్ళంతా బుసలు కక్కుకుంటూ వెళ్ళిపోయారు.

** ** **

నాలుగు నిలు వెత్తు విగ్రహాల ఆర్డర్లకు పని పూర్తయింది. అవి అంబేద్కర్, ఇందిరాగాంధీ, బుద్ధుడు, వివేకానందుని విగ్రహాలు. జీవకళ ఉట్టిపడేలా శ్రమించి చేశాడు ఏ లోపాలూ లేకుండా. ఆ సొమ్ముతో తన కష్టాలు కొన్ని గట్టెకుతాయని అతని నమ్మకం.

గుంటూరు నుంచి ఉత్తరం వచ్చింది - తన అన్నగారు చావు బతుకుల్లో ఉన్నట్టు. ఉన్నపళంగా అంతా ప్రయాణమై వెళ్ళిపోయారు. తీరా అక్కడి కెళ్తే అటువంటి ఉత్తరం తా మేమీ రాయలే దన్నారు. వరబ్రహ్మాని కాశ్చర్యమయింది.

తిరి గొచ్చేసరికి తయారైన విగ్రహాల తలలు లేవు, కాళ్ళు లేవు. మరికొన్నిటికి చేతులు లేవు. వ్యక్తి ఔన్నత్యమూ, అహింసా ప్రబోధించిన మహాపురుషుల విగ్రహాలే కొందరి వ్యక్తుల చేతుల్లో ముక్క లయ్యాయి. ఎవరీ దారుణానికి పాల్పడింది? చచ్చిన రాక్షసుడు వెంకటరమణయ్య పెంచిన మూర్ఖులే ఈ పని చేశారని తెలిసిపోయింది.

మానసికంగా దెబ్బతిన్నాడు వరబ్రహ్మం. అంత వచ్చి తన చేతులూ, కాళ్ళూ నరికినా తన కేమీ బాధ అనిపించేది కాదు.

వారం రోజులు మంచ మెక్కాడు.

ఆ విగ్రహాల కోసం వచ్చిన వాళ్ళు తలలు నరకబడ్డ బొమ్మల్ని చూసి వెళ్ళిపోయారు.

తన మీద కక్షతో తన కళను అలా దెబ్బ తీసే వ్యక్తుల కెలా బుద్ధి చెప్పాలో తెలియని అశక్తుడు. తన కళకి ప్రోత్సాహం లేదు. తనతో ఈ కళ అంతమయ్యేలా ఉంది. ఉన్న కొడుకు తండ్రి కళ కూడు పెట్టదని ఓ ఎరువుల ఫ్యాక్టరీలో గుమాస్తా ఉద్యోగం చేసుకుంటున్నాడు.

దేశ సంస్కృతికీ, ఆ సంస్కృతిని తీర్చిదిద్దిన నాయకులకూ ప్రతీకగా తనలో జాలువారే కళా తేజస్సు నిలా ప్రదర్శిస్తే అది ప్రదర్శనగా మిగిలిపోతుందే గాని హృదయపూర్వకంగా తన కళను గౌరవిస్తున్న దెవరు? - దేశ నాయకుల విగ్రహ ప్రతిష్ఠకు కేవలం స్వార్థంతో చేస్తున్న హంగామా! కొందరితో పోటీ పడా లన్న భావన! అంతే!

మంచాన పడ్డ వరబ్రహ్మానికి జరిగిన ఆ సంఘటనలు గుర్తుకొస్తున్నాయి ఇప్పుడు -

** ** **

నాలుగు ట్రాక్టర్లలో "గాంధీకి జై" అంటూ జనం వచ్చి తన ఇంటి ముందు ఆగారు.

"వరబ్రహ్మంగారూ! గాంధీ విగ్రహం కోసం మన ఛైర్మన్ గోవిందరావు గారు పంపించారు. సెంట్రల్ మినిస్టర్‌తో విగ్రహ ప్రతిష్ఠాపనట - అర్జెంటు!" అన్నాడా వచ్చిన వ్యక్తి.

"సామ్ము విషయ మేమైనా?" నెమ్మదిగా అడిగాడు అనలే మొహమాటస్తుడు గనుక.

"విగ్రహ ప్రతిష్ఠాపన సమయంలో జరిగే బహిరంగ సభలో మీకు సభాముఖంగా ఘనంగా సన్మానిస్తా మని చెప్పమన్నట్టు ఛైర్మన్‌గారు చెప్పమన్నారు. విగ్రహం ఇవ్వండి! ఒరేయ్! గాడిదల్లారా! ఆ గాంధీ బొమ్మను ట్రాక్టర్‌లో కెత్తండ్రా!" అన్నాడు.

కేరింతలతో, ఈలలతో వచ్చిన మూక గాంధీ బొమ్మను ఎత్తుకుపోయింది.

విగ్రహ ప్రతిష్ఠ రోజున వరబ్రహ్మాం నియమ నిష్ఠలతో వెళ్ళాడు తాను కూడా ఒక రకంగా ఆ బొమ్మకి సృష్టికర్త కనుక!

పెద్ద పెద్ద ఉపన్యాసా లిచ్చారు అనేకమంది. అందరూ రాజకీయనాయకులే! వాళ్ళ గొడవలో వాళ్ళే ఉన్నారు గాని వరబ్రహ్మాన్ని పలకరించిం దెవ్వరూ లేరు.

గాంధీ విగ్రహ ప్రతిష్ఠ సమయాన అనేకమంది అట్టహాసంగా గాంధీ బొమ్మ దగ్గర ఫోటోలు తీయించుకున్నారు.

కార్యక్రమ మంతా అయిపోయింది గాని తన నెవరూ పట్టించుకోలేదు.

కడకి సిగ్గు విడిచి "నా మా టేం చేశారు?" అని ఆర్గనైజర్స్‌లో ఒకతన్ని అడిగాడు.

వాళ్ళంతా కాస్సేపు గుసగుసలాడి కడకి స్టేజి మీదకి పిల్చి ఒక ప్లాస్టిక్ పర్సు ఇప్పించారు వరబ్రహ్మానికి.

అతను ఇంటికొచ్చి చూసుకునేసరికి అందులో నూటపదహారు లున్నాయి.

రెండు వే లిస్తా నన్న వాళ్ళు ఇలా నమ్మించి మోసగించడ మేమిటి?

వెళ్ళి "ఇదే"మని అడిగాడు.

"ఆ వచ్చిన అతిథికి చాలా ఖర్చయిం దయ్యా మందుకీ! విందుకీనూ! పైగా గెస్ట్ హౌస్‌లో గానా బజానాలు కావా లన్నాడు" అన్నాడు ఆ పెద్దమనిషి.

గాంధీగారిని ఇలా గౌరవిస్తున్న జాతి దిగజారుడు విధానం వరబ్రహ్మానికి బాధ కలిగించింది.

అంబేద్కర్ బొమ్మ చేసిస్తే విగ్రహ ప్రతిష్ఠాపన రోజున ఆ ఊళ్ళో రెండు కులాల మధ్య పేచీ లొచ్చి ఆ బొమ్మనే ధ్వంసం చేశారు. తర్వాత దొమ్మీలు జరిగాయి. దాంతో తన కష్టానికి ప్రతిఫలం ముట్టలేదు.

సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం చేయించు కెళ్ళిన స్కూలు కమిటీవాళ్ళూ అంతే! పనయిపోయిన తర్వాత ఎదురు తిరిగి తగువు తెస్తారు. లేదా ప్రతిష్ఠించిన విగ్రహంలో లోపాలు చూపెడతారు. అంతకీ కాదంటే విగ్రహాన్నే తీసుకుపొమ్మంటారు.

అంతా దగా - మోసం - కుటిలత్వం!

** ** **

ఈ సమాజం తన కిచ్చిందేమి. కాని ఈ సమాజానికి తనకు తానుగా ఏదో ఇవ్వాలి. కళాకారుడు కరిగిపోయే మైనపుబొమ్మ కాదు. తనకీ విప్లవ పంథా ఉంది. అది రేపటి సమాజానికి కనువిప్పు కావాలి.

వరబ్రహ్మాంలో నవచైతన్యం. అతని ఆలోచనా సరళి ఇప్పుడు భిన్నంగా ఉంది. తనలో ఉన్న



ఎవరు?

ఉద్యోగానికి ఇంటర్వ్యూ కొచ్చాడు వెంకట్రావు.

"ఎవరెస్టును మొదట అధిరోహించిం దెవరూ?" అడిగాడు అధికారి.

"తెలీదు." చెప్పాడు వెంకట్రావు.

"అమెరికా ప్రెసిడెంట్ ఎవరు?"

"తెలీదు."

"మన దేశ ప్రధాని ఎవరు?"

"తెలీదు."

"మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు?"

"మా మావయ్య" అన్నాడు వెంకట్రావు."

"యు ఆర్ సెలెక్టెడ్." టక్కున చెప్పాడు అధికారి.

కె. వెంకటరామ అక్కయ్య [పామర్రు]

కళకు తీక్షణత పెరిగింది. తనలో కళ కదలై పొంగుతుంది.

అతను ఒక్కోసారి ధ్యానముద్రలో కూర్చుని అర్ధ నిమీలిత నేత్రాలతో ఏవో లోకాలు వీక్షిస్తుంటే తన భార్యకు విచిత్రంగా, ఆ భర్త చేష్టలు అద్భుతంగా గోచరించాయి.

అతను ఆవేళ గోదావరి కెళ్ళి స్నానం చేసి వచ్చాడు.

బొమ్మకు కావలసిన పరికరాలు సేకరించుకొని మళ్ళీ తన పనిలో నిమగ్న మయ్యాడు.

"నేను కాపురాని కొచ్చి సప్పట్నుంచీ చూస్తున్నాను కదండీ! ఓ పదివేలు శిల్పాలు చేశారు. కాని మిగిలిం దేమిటి?"

"ఆకలి - దరిద్రం - వంచన - దగా - ద్రోహం - కపటం - కాని వీటికి సాక్షిగా నా శిల్పాలు నా బతుకును చూస్తూ ఉంటాయి లక్ష్మీ!"

"ఈ సిమ్మెంటుతో, ఇనుముతో ఈ శ్రమెందుకు? - ఈ ఆరాట మెందుకు? - విశ్రాంతి తీసుకోండి"

"ఈ బొమ్మ అయింతర్వాత అలాగే చేస్తాను. ఇదేగా నా ఆఖరి శిల్పం" అంటూ తన పనిలో మునిగిపోయాడు.

ఓ సిలువ - దాని మీద ఓ వ్యక్తి!

వరబ్రహ్మానికి గత ఇరవై రోజుల్నుంచీ తిండి లేదు. విశ్రాంతి లేదు. ఆయాసంతో ఒగుర్చుతున్నాడు. క్షణం విశ్రమిస్తే పూర్తి కాదేమో నన్న భయం.

ఆ సిలువపై ఓ ఎముకల గూడూ, దైన్యంలో ఉన్న జీవచ్ఛవాన్ని సాక్షాత్కరింపజెయ్యడానికి అతని కళాదీపం దేదీప్యమానంగా వెలుగుతోంది.

మరో అయిదు రోజులకు బొమ్మ పూర్తయింది.

"అదేమి టండీ? - ఆ సిలువ మీద మీ బొమ్మ?" వచ్చే ఏడుపు ఆపుకుంటూ అడిగిం దతని భార్య.

నిర్జీవంగా ఉన్న తన ఊపిరితిత్తుల్లోకి, శ్రమించి ఓసారి గాలి పీల్చుకున్నాడు. అతనికి ఆమె అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాలనే ఆశ -

"నా సహధర్మచారిణిగా ఇన్ని సంవత్సరాలు నాతో కాలం గడిపావు. ఈ కళ మీద నేను పొందిం దెంతో, ఈ సమాజం నన్ను కడ కేం చేసిందో వేరే చెప్పనవసరం లేకుండానే ఈ బొమ్మ చెబుతుంది" అన్నాడు.

ఇంతల్లోకి ఎవరో నలుగురు పెద్ద మనుష లొచ్చారు.

భార్యాభర్తల ఆంతరంగిక చర్చలకు విఘాతం కలిగింది.

"మేం హైద్రాబాద్ నుంచి వచ్చాం. రాష్ట్రంలో శిల్ప కళాకారుల్లో కల్లా ఉత్తములైన మిమ్మల్ని సన్మానించడానికి మా కళాభారతి పూనుకుంది. తర్వాత పద్మశ్రీ అవార్డుకి మీ పేరు సిఫార్సు చేస్తాం" అన్నాడు అందులో ఒకాయన.

వెయ్యి సంవత్సరాల తర్వాత వచ్చిన వసంతానికి, పృథ్వి పులకరించినట్టు వరబ్రహ్మాం పెదవిపై చిన్ని మందహాసం విరిసి మాయ మయ్యింది.

"నేను మనస్ఫూర్తిగా గౌరవ భక్తి శ్రద్ధలతో తీర్చిదిద్దిన మహాశయుల శిల్పాలు వేల కొద్దీ రాష్ట్ర మంతా ఉన్నాయి. అందులో చాలామటుకు తలలు పోయీ, చేతులు పోయీ కాళ్ళు విరిగీ, విరగ్గొట్టించుకునీ దిక్కూ తెన్నులేక ఏడుస్తున్నాయి. స్వలాభపరులు కొందరు విగ్రహాలు ప్రతిష్ఠించడమే గాని ముందు వల్లించిన ఆదర్శాలూ, ఆశయాలూ మట్టి పాలైపోతాయి. శిల్పరూపంలో ఉన్న ఆ మహాశయులు ప్రతిఫలం దక్కక నువ్వు మోసపోయావ్, కపటత్వంతో కూడిన ఈ మనుషుల కారణంగా మేం వంచించబడ్డాం అంటూ విలపించడం నే నెరుగుదును. అవి రాతిబొమ్మల్లా పైకి కనిపించవచ్చు గాని స్పందించే హృదయం వాటికీ ఉంటుందని ఈ మనుషులకి తెలీదు" ఆయాసంతో ఉక్కిరిబిక్కి రయ్యాడు.

"ఇంతకీ మీరు మా సన్మానానికి అంగీకరిస్తున్నదీ లేనిదీ చెప్పలేదు"

"మీ రీ కళాకారుడి మీద చూపుతున్న అభిమానానికి కృతజ్ఞుణ్ణి. ఇవుడే పూర్తయిన ఆఖరి శిల్పం ఇదిగో - సిలువపై నాథు క్రీస్తు మహాశయుడు. కాని ఆ స్థానంలో నేడు వరబ్రహ్మాం అనబడే ఓ కళాకారుడు. కళారాధకులకూ, కళాకారులకూ, కళా పోషకులకూ, కళాభిమానులకూ ఈ శిల్పం అవసరం ఎంతైనా ఉంది. ఇది నా కొక్కడికే వర్తించదు. నాలాటి వందలాది, వేలాది శిల్ప కళాకారులకు శాశ్వత సమాధానం -

"శిల్పిని సిలువెక్కించే ఈ సమాజానికి నేనర్పించా లనుకుంటున్న ఆఖరి శిల్పం. దీనికి తీసుకెళ్ళి పవిత్రమైన ఈ గడ్డపై ఎక్కడైనా నిలబెట్టండి! ఇంతకంటే ఏ సన్మానమూ ఆశించను!" అంటూ చేతులు జోడించాడు వరబ్రహ్మాం.